# చారిత్రక వ్యాస మంజరి



మల్లంపల్లి సోమశేఖరశర్మ



# మల్లంపల్లి సోమశేఖరశర్మగారు

**(09-12-1891 : : 07-01-1963)**

సౌజన్యం, సౌహార్దం ముద్దకట్టినమూర్తి. విశ్వవిద్యాలయం మెట్లు ఎక్కకుండానే కార్యక్షేత్రంలోకి అడుగుపెట్టి సఫలీకృతులయ్యారు. చారిత్రక పరిజ్ఞానమెంతో సాహిత్యజ్ఞానమూ అంత. అందుకనే మంచిపదజాలాన్ని, జానుతెనుగు నుడికారాన్ని స్వాధీనం చేసుకొని లలితము, సరళము అయిన శైలితో చరిత్రను గురించి తన జాతి జనులకు అందజేశారు. కవి, నాటకకర్త, నవలాకారుడు, కథకుడు అయిన చరిత్ర పరిశోధకుడు. శర్మగారి వ్యాసాలను కొన్నింటిని చారిత్రక వ్యాసమంజరిగా అందిస్తున్నాము.

# చారిత్రక వ్యాసమంజరి


రచయిత

**శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ**

సంపాదకుడు

**మోదుగుల రవికృష్ణ**

తెలుగు లెక్చరర్

ఆర్.వి.ఆర్.విద్యాకళాశాల, గుంటూరు.

సెల్ : 9440320580



**బొమ్మిడాల ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో ముద్రితము**

ప్రచురణ

మిత్రమండలి ప్రచురణలు

గుంటూరు - 4

**చారిత్రక వ్యాసమంజరి**

(శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ రచించిన చారిత్రక వ్యాసాలు)

ప్రతులు : 1000

ముద్రణ : జులై, 2011

ముఖచిత్రం : **వజ్రగిరి జెస్టిస్,** వినుకొండ.

© **సంపాదకుడు**

వెల : **₹ 160/-**

ప్రతులకు :

**విశాలాంధ్ర బుక్ హౌస్**

అబిడ్స్ / సుల్తాన్ బజార్, హైదరాబాద్.
విజయవాడ, విశాఖపట్టణం, కాకినాడ,
గుంటూరు, అనంతపురం, హన్మకొండ, తిరుపతి, ఒంగోలు.

ముద్రణ : **లక్ష్మీప్రసన్న గ్రాఫిక్స్**
డొంకరోడ్ 3వ లైను, గుంటూరు.
సెల్ : 9505676894, 9866016690

# సుకృతికి నమస్కృతి

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నేను 1956 – 59 మధ్య కాలంలో బి.ఏ. (ఆనర్స్) చదువుతున్న రోజులలో తరచూ శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారిని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో చూస్తూ ఉండేవాడిని. అప్పటికి వారి గొప్పతనం గురించి నాకు పెద్దగా తెలియదు. కానీ వారిని చూడగానే చేతులెత్తి నమస్కరించ బుద్ధి పుట్టేది. ఆజానుబాహులు. సుందరరూపం. ప్రశాంతవదనం. పంచె, లాల్చీతో తెలుగు వాడికి అచ్చమైన ప్రతిరూపంలా వుండేవారు. నడకలో, నవ్వులో, కదలికలలో పెద్దరికం ఉట్టిపడుతుండేది. విశ్వ విద్యాలయంలో చదివిన రోజులలో ఒక్కసారి కూడా వారితో మాట్లాడిన జ్ఞాపకం లేదు.

తరువాత రోజులలో వారి గొప్పతనం గురించి తెలిసి శర్మగారి మీద గౌరవం మరింత పెరిగింది. చరిత్ర రంగంలో తెలుగువారికి ఆయన చేసిన సేవ నిరుపమానం. కొన్ని విషయాలలో వారు చెప్పినదే ఇప్పటికీ ఆఖరుమాటగా వుండటం శర్మగారి ప్రామాణికతకు నిదర్శనం. శర్మగారి సాహిత్యాభినివేశం కూడా గొప్పది అవడం వలన వారి చారిత్రక వ్యాసాల శైలి కావ్యపాకంలో సాగింది. గుంటూరులో 11-3-2011 నాడు కేంద్ర సాహిత్య అకాడమీ వారి సాహిత్య సభలలో శర్మగారి మీద రాసిన మోనోగ్రాఫ్‌ను నాచేత ఆవిష్కరింపచేయటం పులకరింపచేసింది.

మహనీయులైన శర్మగారి వ్యాసాలు కొన్ని నా ప్రోత్సాహంతో ప్రచురించబడటం నాకెంతో సంతోషం కలిగించే విషయం. ఆ సుకృతికి ఇదే నా నమస్కృతి.

గుంటూరు, **బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి**

02-07-2011.



# బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి గారు

మేనేజింగ్ ట్రస్టీ, బొమ్మిడాల ఛారిటబుల్ ట్రస్ట్

సౌజన్యశీలి, సాహిత్యాభిలాషి, పాత్రత యెరిగినవారు,
కలిగిన కలిమికి సార్థకత చేకూర్చటం తెలిసినవారు.
వారి సహృదయత వలన ఈ పుస్తకం వెలుగుచూసింది.



సహధర్మచారిణి
సుబ్బలక్ష్మిగారితో....



శాసనసంపాదనలో సహవ్రతి
డా॥ నేలటూరి
వేంకటరమణయ్య గారితో....



ఎపిగ్రఫీ మరియు న్యూమిస్‌మాటిక్స్ B.A. (Hons)
మొదటి బ్యాచ్ విద్యార్థులతో (ఆంధ్ర విశ్వవిద్యాలయం, 1957)




శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ జీవితచరిత్రను ఆవిష్కరిస్తున్న శ్రీ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి
ఫోటోలో పెద్దిబొట్ల సుబ్బరామయ్య, అక్కిరాజు రమాపతిరావు, డా॥ కొల్లి శారద ఉన్నారు.

# మల్లంపల్లివారు అంకితం పొందిన అనర్ఘమణులు







శాసనపరిశోధనే జీవితమైన
మల్లంపల్లి సోమశేఖరశర్మగారికి అంకితం




రాగిరేకులలో రాతిపలకలలో కనుమూసిన
తెనుగుల చరితకు ప్రాణంపోసిన మహామనీషి
శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారికి అంకితం

# మనవి మాటలు

## ప్రారంభం

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారితో నాకు తొమ్మిదవ తరగతిలో (1986-87) పరిచయం కలిగింది. తెలుగు వాచక పుస్తకంలో మన వర్తక వ్యాపారము అనే రేడియో ప్రసంగాన్ని పాఠ్యాంశంగా చదవటం ద్వారా. సాహిత్యం ద్వారానే కదా మనకు రచయితతో పరిచయం ఏర్పడేది. మా తెలుగు మాస్టారు పోలయ్య గారికి మల్లంపల్లి వారంటే ఇష్టం కాబోలు, ఒక పీరియడ్ అంతా వారి గురించే ఉపోద్ఘాతం చెప్పారు. పాఠంలో మోటుపల్లి ప్రసక్తి వచ్చింది. ఆ చెప్పే తాదాత్మ్యతలో "ఆ మోటుపల్లి ఎక్కడుందో తెలుసా? మనకి చాలా దగ్గరలో. ఒకప్పుడు అది మన బాపట్ల తాలూకాలోనే ఉండేది" అని ఒక మాదిరి ఆవేశంతో 'మన బాపట్ల' అనే దగ్గర రొమ్ముమీద చేతితో చరుచుకున్నారు.

"మన తాలూకాలోని ఊరి గురించి గొప్పగా చెప్పారే ఈయన ఎవరో" అని శర్మగారి మీద ఆసక్తి కలిగింది. స్వస్థాన వేషభాషాభిమానం మహామహా సన్న్యాసులకే వదిలింది కాదు. (తిరుమల రామచంద్ర గారు కూడా వారి ఊరి గురించి శర్మగారు రాసింది చదివి అభిమానం పెంచుకొన్నారని ఈ సంకలన ప్రచురణ సమయంలో తెలిసింది). పాఠం పూర్తి అయ్యాక మాస్టారుని శర్మగారు రాసినవి ఏవైనా మన పాఠశాల గ్రంథాలయంలో ఉంటే ఇమ్మని కోరాను. పాఠశాల గ్రంథాలయం అంటే తలుపుకి ఒక వైపు అద్దం సగం పగిలిన, ఐదు అరలకుగాను మూడున్నర అరలలో పుస్తకాలు ఉండే బీరువా. దాని మహారాజ పాఠకులు నలుగురైదుగురిలో నేనూ ఒకణ్ణి. మా మాస్టారు మల్లంపల్లివారి 'ఆంధ్రదేశ చరిత్ర సంగ్రహం' ఇచ్చారు. బాగా నలిగిపోయిన ఆ పాత ప్రతిని చదవాను. ఆ వయసుకి నాకదేమీ పెద్దగా బోధపడలేదు. కానీ శర్మగారి జ్ఞాపకం మిగిలిపోయింది. తరువాత తరువాత కొన్ని వ్యాస సంకలనాలలో వారి వ్యాసాలు చదవడం, ముఖ్యంగా 'విజయనగర సామ్రాజ్యము - దాని ఉదయప్రశస్తులు' అనే వ్యాసం, ఆచంట జానకీరాంగారి సాగుతున్న యాత్రలో ఆంధ్రప్రశస్తి అంకిత ఘట్టం, గౌతమీ గాథలలోని కలాభివర్ధిని పరిషత్తు; ఇలాంటివి అటనట చదివే కొద్దీ శర్మగారి గురించిన జ్ఞాపకం కాస్తా అభిమానంగా, గౌరవంగా మారజొచ్చింది. 1995లో వరంగల్ నుండి రామప్ప గుడికి వెళ్తూవుండగా మల్లంపల్లి అనే గ్రామం కనపడింది. ఇదేనేమో శర్మగారి పూర్వీకుల అభిజనం అనుకొన్నాను.

లంకా సూర్యనారాయణ గారితో సాహచర్యం, గుంటూరు సాంస్కృతిక చిహ్నంగా భాసిల్లుతున్న బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంతో అనుబంధం, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి గారి ఆప్యాయపూర్వకమైన ఆదరణ గుంటూరు నివాసం వలన నాకు కలిగిన భాగ్యాలలో కొన్ని. ఒక శుభోదయాన శ్రీకృష్ణమూర్తి గారు "రవీ! మల్లంపల్లివారి వ్యాస సంకలనం ఒకటి వేద్దాం. ఆ పని చూడగలవా?" అన్నారు. అర్హతానర్హతల మాటే మదిలోకి రానివ్వకుండా మల్లంపల్లివారి పేరుతో నాపేరు జోడించబడటం కన్నా అదృష్టమేముంటుందని వెంటనే తలాడించాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=482**